

శ్రీనిలయం పిక్చర్స్ వారి
శ్రీమతి
దర్శకత్వం... విజయారెడ్డి
సంగీతం.....శ్రీ నిత్యానంద్

నటీ నటులు

★

కాంతారావు * శారద ★ వాసంతి

చలం * గీతాంజలి * సత్యనారాయణ

రామన్నపంతులు * అల్లు రామలింగయ్య

మీనాకుమారి * నిర్మల * బాలకృష్ణ * సూర్యకళ

కీ. శే. కె. వి. యస్. శర్మ * పేకేటి * బొడ్డపాటి

పి. రఘురాం * రామచంద్రరావు * రాంబాబు

రాజకుమార్ * భీమశంకరం * మల్లేష్

డి. రఘురాం * రంగస్వామి * నరసింహాచారి

శకుంతల * లలిత * వీరలక్ష్మి

మంజుల * కాకినాడ లక్ష్మి

అతిధి నటులు :

పద్మశ్రీ నాగయ్య, కీ. శే. డా. రాజారావు

★

★ కథా సంగ్రహం ★

* * *

హైదరాబాదులో కాలేజిలో సరోజ, రవి, వెంకట్ చదువుతూ వుంటారు. రవి సాహిత్యాభిరుచి కలవాడు. తల్లి అప్పులు చేసి అవస్థలుపడి అతన్ని చదివిస్తూ వుంటుంది. సరోజ, పరంధామయ్యగారనే లక్షాధికారికి ఏకైక పుత్రిక. రవి, సరోజల పరిచయం ప్రేమగా మారుతుంది. అంతస్థుల తారతమ్యం విసర్జించి సరోజ రవిని పెళ్ళి చేసుకుంటాననంటుంది. రవి అదివరకే ఆమెకు తన హృదయాన్నర్పించటం వల్ల ఒప్పుకుంటాడు. కోవెలలో దేముడు ఎదుట వారు భార్యాభర్తల మౌదామని నిశ్చయించుకుంటారు. పరీక్షలవగానే ఎవరి యిళ్ళకు వారు చేరుకుంటారు.

సరోజ సవతితల్లి ప్రభావతి ఈలోపుగా, సరోజను తన తమ్ముడు శేషుకు యిచ్చి పెళ్ళిచేయటానికి భర్తను కోరుతుంది. సరోజ హృదయం తెలుసుకున్న తండ్రి ఆమె వివాహం రవితోనే జరగాలనే నిర్ణయం స్పష్టంగా ప్రకటిస్తాడు. దీంతో ప్రభావతి, శేషు దెబ్బతింటారు. శేషు అప్పటికే దుర్వ్యసనాలకు, కపటనాటకాలకు అలవాటైనవాడు. తన స్నేహితుడు ఏకాంబరం ద్వారా రవిని సరోజకు పెళ్ళయిపోయినట్లు దొంగఉత్తరాలు, ఫొటోలుసృష్టించి నమ్మిస్తాడు. రవి సరోజల మధ్య వుత్తర ప్రత్యుత్తరాలు అందకుండా మాయంచేస్తాడు. సరోజ రవిదగ్గరనుండి జవాబులేక పోవటం చూచి రవివూరికి స్వయంగా బయలుదేరుతుంది. శేషు, తన ప్లానుప్రకారం ఏకాంబరం రవిని, తల్లిని వూరుదాటించి సరోజతో కూడా రవికి మరొకరితో పెళ్ళయినట్లు నమ్మిస్తాడు. సరోజ పెళ్ళి విషయంలో తానూహించిన మార్పు లేకపోవటం చూచి, రవి చనిపోయినట్లు పత్రికల్లో ప్రకటన వేయిస్తాడు. ఈమంత్రాంగంకూడా

పారకపోగా పరోక్ష వైరాగ్యంతో తండ్రిని వప్పించి రవి పేర ఒక అనాధశరణాలయం నడుపుతూవుంటుంది.

వెంకట్ పాప అనే అమ్మాయిని చూచి ప్రేమిస్తాడు. ఆమె తండ్రి తిమ్మయ్యకి కూతుర్ని సినిమాస్టారును చెయ్యాలనే పిచ్చి వుందని గ్రహించి, తిమ్మయ్యచేత నాటకాల కంపెనీ పెట్టించి తాను డైరెక్టరుగా పాపతో ప్రేమాయణం సాగిస్తూ, నాటకాలు ఆడుతూ వుంటాడు. వూరూరా తిరుగుతూ వుండగా ఆత్మహత్య చేసుకోబోతున్న పద్మ అనే అమ్మాయిని కాపాడిరక్షిస్తాడు. ఆమె వీళ్ళతోనే వుండిపోతుంది.

రవి, సరోజ మరొకర్ని పెళ్ళి చేసుకుందని మతి భ్రమణంతో తిరుగుతూవుంటాడు. తల్లి నానాఅవస్థలూ పడుతూఅతన్ని చూచుకుంటూవుంటుంది. వెంకట్ బృందానికి రవి కనిపిస్తాడు. చచ్చిపోయాడనుకున్న మిత్రుడు ఈ స్థితిలో వుండటం చూచి అతన్ని మామూలు స్థితికి తీసుకురావటానికి వెంకట్ పద్మ సాయం కోరుతాడు. పద్మ అంగీకరించి తన ఓర్పు, నేర్పు వినియోగించి అతన్ని ఆరోగ్యవంతుణ్ణి చేయడమేగాక అతని సాహిత్యాభిలాషను రేకెత్తించుతుంది. అలా రవి వ్రాసిన పుస్తకమొకదానికి సాహిత్య ఎకాడమీ బహుమానం వస్తుంది. రవి తల్లికి పద్మమీద అభిమానం, అనురాగం ఏర్పడుతుంది, ఆమె పద్మకూ రవికీ వివాహంచేయాలని ముహూర్తం నిశ్చయిస్తుంది.

ప్రేమించిన రవికోసం సరోజ చేసిన త్యాగానికి ఫలితం ఏమిటి?

- **తన కుమారుడికి పునర్జన్మనిచ్చిన పద్మను తన యింటి కోడల్ని చేసుకోవాలన్న రవి తల్లి కోరిక ఫలిస్తుందా?**
- శేషు కపటనాటకం బయట పడుతుందా?

ఈ ప్రశ్నలకు జవాబులకై వెండితెరపై చూడండి!

★ పాటలు ★

1 రచన : శ్రీ శ్రీ

తెరముందు :		తెరవెనుక :
రవి - వెంకట్ బృందం	..	ఘంటసాల, పిఠాపురం
		V. సూర్యనారాయణ బృందం

సైంటిష్టులు: విజయం! విజయం! మనదే విజయం!

రవి : ఎవరిది విజయం? ఏదీ విజయం?
విజయం కాదిది విలయం.

2వ సైంటిష్టు: విజయం! విజయం! మాదే విజయం!
మాదే విజయం
మేము శాస్త్రాలు శోధించినాము!
అణుశక్తిని సాధించినాము!
పెను బాంబులు నిర్మించినాము
చందమామను చేరె, దారులు
తీసే రాకెట్లు పంపించేనాము
విజయం! విజయం! మాదే విజయం!

రవి : ఓ మెదడు పెరిగిన మేధావులారా!
ఓ హృదయమే తరిగిన విజ్ఞానులారా!
మీ ప్రబలశక్తులకు ఫలితమేదో కనలేరా!
మన ప్రజల బాధలా భయదఘోష వినలేరా!
మరణ దూతవే నీవు—ప్రళయ
హేతువే నీవు!
ఆకలి మంటల చల్లార్చని మీ
ఆయుధబల మదియేలా?
ఆశ్రయమొసగ అనదల బ్రోవని
అణుపరీక్షలే మేలా?
రోగాన్ని నిరుద్యోగాన్ని మీ రోదసి

యాత్ర జయించేనా?
దీనులకు అంగహీనులకు
మీ జ్ఞానము గతి చూపించేనా?
సైంటిష్టులు : ఔనౌను నీమాట నిజము
ఏది అసలైన సిసలైన జయము!
రవి : వినాశనానికి దారి వెతకటం విజయం కాదండి
జనాభ్యుదయమె ధ్యేయం అయితె
ఆదేవిజయమండి
అనాదినుండి ప్రవక్తలంతా
అన్నదొకటే సత్యం
బుద్ధు నిబోధా! జీసెస్‌గాథా!
మహమ్మదు తత్వం! గాంధి ధర్మం
ఒకటే! ఒకటే!
ఏనాడు శాస్త్ర విజ్ఞానాలు
లోకకళ్యాణాని కంకితం అయితే
ఆనాడు స్వర్గమే అవతరించును భువికి
అదియె మానవజాతి విజయం!
అదియె అదియె దివ్యకాంతి
అపుడె అపుడె విశ్వశాంతి
విజయం విజయం అపుడే
విజయం విజయం మనదే ॥

2 రచన : ఆరుద్ర

తెరముందు :		తెరవెనుక :
ర వి _ స రో జ	,,	ఘంటసాల, సుశీల

ఆమె : మ్రోగింది గుడిలోని గంట
మురిసింది హృదయాల జంట

నీలో నాలో వెలిగే ప్రేమ
నింపింది కిరణాల పంట
నా మనసే ప్రియా! నీ ఉండే విడిది
నాలో పొంగింది ఆనందజలధి
అతను: వికసించె మనోభావాలు కలిసె
పెండ్లిపందిరిగ లోకమె వెలసె
ఆమె : నీవే నేనుగ ఒకటైనచోట
పూచే వలపుల తోట ॥మ్రో॥
ప్రేమించి నిను సేవించుదాన
ఇల్లాలినై నాను ఈ ముహూర్తాన
అతను: దేవతలే చెలీ దీవించినారు
ఇద్దరి నొకటిగా కావించినారు
ఆమె : ఎపుడు మనలో ఎడబాటు లేక
బ్రతుకే పువ్వుల బాట ॥మ్రో॥

3 రచన : ఆరుద్ర

తెరముందు :	తెరనెనుక :
గీ తాం జ లి	L. R. ఈశ్వరి

ఈరోజు మళ్లారాదు
ఈహాయి సాటిలేదు
జల్సాలు పాపం కావు! సుఖించవయ్యా
మగవాడె కమ్మని తుమ్మెద రేడు
మగువేమొ వన్నెలు వాడనిపూవు
మనసైన భోగమె పూచిన తోట
వాలాలి నీవు! సోలాలి నేను! మైకానతేలాలిలే।।ఈరోజు॥
ఇంపైన వంపుల సొంపులుచూడు

ఎన్నెన్నొ ఊహల మోహము చూడు
ఈనాడె స్నేహపు దాహము తీరు
ఊరించే నీవు! ఉసిగొలిపె నేను!
ఉర్రూతలూగాలిలే ||ఈరోజు||

4 రచన : ఆరుద్ర

తెరముందు : తెరవెనుక :
రవి - సరోజ .. ఘంటసాల - సుశీల

ఆమె : కోరికలా కుటీరములో
చేరియుందము ప్రియా
అతను:మరుమల్లె నీడా అందాల మేడా
వెలసింది మనకోసమే కాదా!
ఆమె : వేయి కనులా నీ కొరకే
వేచి యుంటాను రోజు
అతను నీలి నీలి మేఘములా
తేలి వస్తాను నీకై
ఆమె : కాపురాన తేనెలూరె ప్రేమనిండేను
నిండి, నోము పండేనూ ||కోరికలా||
అతను: చందమామ మనకు వేసె చలువ పందిరి
అందు సాటిలేని తనివితీరు ప్రణయ సుందరి
ఆమె : మరపురాని మరువలేని
మమతలన్ని డోలలూగు ||చంద||
ఆమె : ఊహనేడు ఊయలాయె
హృదయమూపగ నీవు
నిదురపోవు మా మదిలో!
జో! జోజో||...

5 రచన : శ్రీ శ్రీ

తెరముందు : తెరవెనుక :
గీతాంజలి .. జానకి

తమాషాలకే కోపాలా-బావా!
కులాసాల వేళా రోషాలు మేలా?
పరిచయ మీనాటిది కాదోయి రాజా
చెలిమిగ చేరే నను లాలించరాదా
తలపే వలపే పిలిచే నారి
తహతహలాడె నిన్నె చేరగోరి
కులాసాలవేళ రావోయి బావా ||తమా||
ఘాటగు పానీయమె నీకీయలేదా
నీలుగు నా ప్రాయమె-నీదాయెకాదా
తమవే మనసే కలిసేనోయి
చిలుకల కొలికివి చేయివీడకోయి
కులాసాలవేళ రావోయి బావా ||తమా||

6 రచన : శ్రీ శ్రీ పాడినవారు : సుశీల

వెలరేగు చీకటిలోనే
ప్రకాశించు దీపము
పరీక్షించే వేదనలోనే - విరాజిల్లు జీవము
తెరమీద నీడను చేసి—విధి నీతో ఆటలాడు
విరబూసిన నందన వనమె
మరుభూమిగ మారిపోవు
విరాళలో ఆకారేణువు
రవళించును రాగము ||వెలరేగు||
సేవించు దీక్షనుమించి—సిరిసంపద వేరెలేదు
కావించు త్యాగముకన్న
ఘనకార్యము కానరాదు

కరుణించె హృదయములోనే
నివసించును దైవము ॥చెలరేగు॥

తెరముందు : ॥ 7 రచన: వీటూరి ॥ తెరవెనుక :
చలం, మీనాకుమారి బృందం ॥ పిఠాపురం, స్వర్ణలత

అతను : మన్నించవే! ఇవేళా! హలో మైడార్లింగ్
ఆమె : మారింది లోకమయ్యా
దగాలింక సాగవయ్య
సరాగాలు మానవయ్యా
పో! పోవయ్యా!
పన్నీటి మాటలండీ మీ మాటలు
అతను : కన్నీట సాధిస్తారు మీ ఆటలు
ఆమె : మోజే పడతారూ? వలపుల రోజావంటారు
మోజే తీరిందా వెంటనే మోసం చేస్తారు
అతను : మగవారి కవ్వించి వగలెన్నో చూపించి
అందీ అందక మురిపిస్తారు
ఆమె : అలాగైన ఊరుకోరు
భలే మొండిజీవులు మీరు ॥మన్నించవే॥
న్యాయాన ఏలుకుంటె కాదంటినా
అతను : ఈమాట అనాడంటే కాదందునా
ఆమె : వలదో ఈపోరూ! నలుగురు వింటే నవుతారు
ఆలుమగల పోరూ! ఆరుఘడియలె అంటారు
అతను : విభేదాలు చాలించి
వినోదాలు తేలించె
ఇరువుర మొకటై ఉందాము
ఆమె : ఒకేసారి పాడుకుంటూ
ఒకేబాట కలిసి పోదాము ॥మన్నించవే॥

తెరముందు : పేకేటి ॥ 1 పద్యం రచన:వీటూరి ॥ తెరవెనుక : మాధవపెద్ది

పేరయ్య భార్యకు ప్రేమలేఖలు వ్రాయ
నలుగురు నీ ఒళ్ళు నలుచునాడు
ఓట్లకోసము వందనోట్లను వెదజల్లి
ఆస్తిపాస్తులు క్షౌరమైననాడు
సర్కారు సొమ్ము తస్కారము గావింప
బేడీలు నిను ముద్దులాడునాడు
దొడ్డిలో సారాయి బుడ్డీలు దొరకంగ
పోడ్డు నీకై వెంటపడ్డనాడు
నేనుచేసిన ఉపకార నియతులెల్ల
మరచినావు నామనసునే విరచినావు
దారిచూపు దీపమె ఆర్పదలచినావు
ఛీ! కపటనాటక సంపన్న కర్రి చెన్న!

తెరముందు : చలం ॥ 2 పద్యం రచన : వీటూరి ॥ తెరవెనుక: పిఠాపురం

అల్లుడా, డియర్ మేనల్లుడా అను
అత్తను స్వర్గానికంపగలనే
పగలు నీతులుచెప్పి సగము రాతిరిలోన
సానికొంపల రౌండ్లు కొట్టగలనే
వందలు వేలుగా లంచాలు దిగమింగి
ప్రజలకు హారతి పట్టగలనే
ధాటీగ బయట సధారిటీ చెలాయించి
పెళ్లావికి సలాము పెట్టగలనే
అప్పులనుచేసి రేసులనాడగలనే
గుట్టుచెడినంత ఐ పి నిపెట్టగలనే
గొప్పవాడను నీకేత్రి చెప్పతరమే
సకల దుర్గుణ సంపన్న సాకిచెన్నా!

☆ సాంకేతిక నిపుణులు ★

స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: విజయారెడ్డి
మాటలు : వీటూరి
పాటలు : శ్రీశ్రీ, ఆత్రేయ, వీటూరి
సంగీతం : శ్రీ నిత్యానంద్
నృత్యం : చిన్ని, సంపత్
ఫొటోగ్రఫీ : వరదరాజన్, శ్రీకాంత్
కళ : రంగా
కూర్పు : వి. జగదీష్
మేకప్ : K. L. S. శర్మ
దుస్తులు : N. సత్యనారాయణ
స్టిల్సు : P. S. మూర్తి
పబ్లిసిటీ డిజైన్సు: చలపతిరావు
సాంగ్సు రికార్డింగ్ : మోహన సుందరం (గోల్డెన్) కోటేశ్వరరావు (భరణి)

మాటలు రికార్డింగ్ : గోఖలే, థర్శన్‌సింగ్
రీరికార్డింగ్ : అరుణాచలం
ప్రొడక్షన్ మేనేజర్లు : రాజు, రఘురాం
లేబరేటరి : రాజన్ (సారథి) హైదరాబాదు
చీఫ్ ఎలక్ట్రీషియన్ : జయరాం
సెట్సు : రామచంద్రరావు
మోల్డింగ్ : రంగారావు
పెయింటింగ్ : ఆంథొని
ఔట్‌డోర్ యూనిట్ : శ్రీ ప్రొడక్షన్సు యూనిట్
కథ : B. S. రాయుడు
నిర్మాణ పర్యవేక్షణ : S సుబ్బరామరెడ్డి, P. V. సుబ్బారాయుడు, రామన్నపంతులు

అసిస్టెంట్లు :

దర్శకత్వం : రాంప్రసాద్. G. వెంకటేశ్వరరావు
ఎడిటింగ్ : J N. రావు, G. వెంకటేశ్వరరావు, K నాగేశ్వరరావు
మేకప్ : రంగరాజు, రాము, అబ్బాజీ
దుస్తులు : N. రాజకుమార్

కెమేరా : రామకృష్ణ, హరనాథ్, గోపి
సౌండ్ : సోమయ్య, ప్రకాశం, సలీం, సత్యం, ప్రకాశం
లేబరేటరీ : వెంకటేశ్వరరావు, రామచంద్రరావు
కళ : E. అప్పారావు